ఎడమ మోకాలు 50 డిగ్రీలు బయటకు వంగిపోయింది. (నాక్ నీ/వాల్గస్ డిఫార్మిటీ) ఇలాంటి వ్యాధిని వైద్య పరిభాషలో విండ్ స్వైప్ డిఫార్మిటీగా పిలుస్తారు. వెంకటేశ్వర్లు చికిత్స కోసం గుంటూరులోని శ్రీరామచంద్ర జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్‌లో డాక్టర్ శివయ్య పోట్లను కలిశారు. రోగి కాలి ఎముక, తొడ ఎముక దెబ్బతినడంతో పాటు లిగమెంట్స్ సాగిపోయినట్టు ఆయన గుర్తించారు.

## రెండు దశల్లో ఆపరేషన్

డాక్టర్ శివయ్య రెండు దశల్లో వెంకటేశ్వర్లుకు శస్త్రచికిత్స నిర్వహించారు. గత ఏడాది నవంబరు 27న మొదట కుడి మోకీలు మార్పిడి ఆపరేషన్ చేశారు. అమెరికా నుంచి తెప్పించిన జిమ్మర్ ఇంప్లాంట్లను ఉపయోగించి, టిబియా పునర్నిర్మాణం చేసి కుడి మోకీలు మార్పిడి చేశారు. అనంతరం ఈ నెల 23న ఎడమ మోకీలు మార్పిడి ఆపరేషన్ చేశారు. ఇది క్లిష్టమైన సర్జరీ. ఇందులో కూడా జిమ్మర్ ఇంప్లాంట్‌ను వాడారు. అరిగిపోయిన, దెబ్బతిన్న టిబియా, ఫీమర్ ఎముకలను బోన్ సిమెం ట్, టైటానియం స్క్రూలు, టైటానియం ఆగ్మెంట్, స్టె మ్స్ ఉపయోగించి లిగమెంట్‌ను సమతుల్యం చేశా రు. శస్త్రచికిత్స ముగిసిన ఐదు గంట ల్లో రోగిని నడిపించారు. శనివారం వెంకటేశ్వర్లును ఆసుపత్రి నుం చి డిశ్చార్జి చేశారు. డాక్టర్ శివయ్య మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్స చేసే సమయంలో రోగి పాదాలు చచ్చుబడే ప్రమాదం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకొని ఆపరేషన్‌ను విజయవంతంగా చేసినట్టు తెలిపారు.